క్లుప్తంగా

ఏడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



పోలీస్‌స్టేషన్ ఆవరణలో పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు, పొక్లెయిన్

పొన్నలూరు: మండలంలోని ఉప్పలదిన్నె పాలేరు సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లు, పొక్లెయిన్‌ను పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పొన్నలూరు పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఏడు ఇసుక ట్రాక్టర్లు, పొక్లెయిన్‌కు జరిమానా విధించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఉచితం పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఏరువారిపల్లిలో రక్తదాన శిబిరం

కనిగిరిరూరల్: మండలంలోని అజీస్‌పురంలో దేవరాల నాగేశ్వరావు మూడవ వర్ధంతి పురస్కరించుకుని బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో దమ్ము వెంకటయ్య రక్తదానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు వీడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వీరం బ్రహ్మారెడ్డి, వార్డు సభ్యులు ఆటో జగన్, దేవరాల నాగార్జున, చిన్న, గురవయ్య, ఖాశిం, మాధవ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు పంపిణీ

కనిగిరిరూరల్: మండలంలోని లింగారెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు గ్రామ యువకుడు, దాత చందా నరసారెడ్డి బుధవారం పెన్నులు, ప్యాడ్‌లు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎం కె.మాధవశర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యోన్నతికి దాతల చేయూత అభినందనీయమన్నారు. వేమన గురువారెడ్డి, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సంగటి మహేంద్రారెడ్డి, సాకం కృష్ణారెడ్డి, అమ్మిరెడ్డి శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రీ సర్వేతో రైతులకు మేలు



రైతులతో మాట్లాడుతున్న డీటీ వెంకటేశ్వరరావు

పొన్నలూరు: భూముల రీ సర్వేతో రైతులకు మేలు జరుగుతుందని రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ కె. వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని పచ్చవ బాలగోపాలపురం గ్రామంలో బుధవారం భూముల రీసర్వేపై స్థానిక రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ద్వారా భూముల విస్తీర్ణంలోని తేడాలను గుర్తించి కచ్చితమైన భూమిని ఏర్పాటు చేయవచ్చన్నారు. అలాగే ఉమ్మడి ఎల్‌ఎంపీలు, పేర్లు మార్పులు, విస్తీర్ణంలో వ్యత్యాసాన్ని గుర్తించవచ్చన్నారు. రైతులు రీ సర్వేకు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్ఐ నరసయ్య, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

డీప్‌బోరు మోటార్, కేబుల్ చోరీ

పామూరు: డీప్‌బోరు మోటార్, కేబుల్ చోరీకి గురైన ఘటన మండలంలోని వెంకటాపురం గ్రామ సమీపంలోని పొలాల్లో బుధవారం జరిగింది. వెంకటాపురానికి చెందిన రైతు వీరంరెడ్డి మస్తాన్‌రెడ్డి ఉదయం తన పైరుకు నీరు వేసేందుకు పొలంలోని వెళ్లి బోరు మోటార్‌వేశాడు. ఎంతకీ నీళ్లు రాకపోవడంతో బోరు వద్దకు వెళ్లి చూశారు. బోరు దగ్గర బోరు పైప్ ఊడతీసి కిందపడేసి ఉండగా బోర్‌లోని మోటార్, కేబుల్ రెండు చోరీకి గురై ఉన్నాయి. చోరీకి గురైన మోటార్, కేబుల్ విలువ సుమారు రు.80 వేల దాకా ఉంటుందని పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

నాలుగు గ్రామాలు ఎంపిక

కొండపి: ప్రధానమంత్రి గ్రామ ఆవాసయోజన పథకం కింద నాలుగు గ్రామాలను ఎంపికయ్యాయని ఎంపీడీఓ రామాంజనేయులు తెలిపారు. పెరిదేపి, కొండపి పంచాయతీ పరిధిలోని కేజీకండ్రిక, మూగచింతల, గుర్రపడియ గ్రామాల్లోని ఎస్సీ కాలనీలను ఎంపిక చేసి అభివృద్ధి పనులు సైడు కాలువలు నిర్మాణం, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు, లెవలింగ్ తదితర పనులు నిర్వహిస్తారన్నారు. కొండపి మండలంలో ఉపాధి హామీ పనులు అన్ని పంచాయతీల్లో జరుగుతున్నాయని, వ్యవసాయ పనుల వల్ల కూలీల సంఖ్య తగ్గుతుందన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతం

టంగుటూరు: స్థానిక కోదండరామ స్వామి దేవస్థానంలో బుధవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. మాఘ మాసం మాఘ పౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీరామ సహిత సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన అధ్యక్షుడు సురేష్, మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

పట్టించుకునేదెవరు..?



మర్రిపూడిలో అలంకారప్రాయంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం



రైతు సేవా కేంద్రంలో నిరుపయోగంగా పడి ఉన్న చెత్త సేకరణ రిక్షాలు

- వినియోగానికి దూరంగా చెత్త నుంచి సంపద కేంద్రాలు
- చెత్త సేకరణకు నిధులు లేమి
- సిబ్బందికి అందని జీతాలు
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం

మర్రిపూడి: కూటమి ప్రభుత్వానికి చెత్తపై ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా పోయింది. గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి అమలు చేసిన సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్లు (ఎస్‌డబ్ల్యూపీసీ) నేడు నిరుపయోగంగా పడి ఉన్నాయి. గతంలో క్రమం తప్పకుండా రోజూ గ్రామాల్లో ఇంటింటికీ గ్రీన్ అబాసిటర్‌లు వెళ్లి తడి, పొడి చెత్తను సేకరించేవారు. అందుకోసం ప్రతి ఇంటికి రెండు బుట్టలు చొప్పున పంపిణీ చేశారు. ఇంటిలో ఉన్న తడి, పొడి చెత్తను ఆ బుట్టల్లో వేసి చెత్త సేకరణ బండి రాగానే అందులో వేసేవారు. అలాగే విధుల్లో చెత్త పేరుకుపోకుండా ఉండేందుకు ఘన వ్యర్థ పదార్థాలు నిర్వహణ కేంద్రాలు ఏర్పాటుచేశారు. అక్కడ తడి, పొడి చెత్తను వేరుచేసి ఆ కేంద్రాల్లో వర్మీ కంపోస్టును తయారు చేసి రైతులకు విక్రయించేవారు. అందుకే ఈ కేంద్రాలను చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలుగా చెప్పేవారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది.

పట్టించుకునే నాథుడే కరువు..

మర్రిపూడి మండలంలో మొత్తం 21 పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 13 పంచాయతీల్లో సచివాలయాలు ఉన్నాయి. అందులో 21 పంచాయతీలల్లో ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలు ఉన్నాయి. ప్రస్తుతం అవి సక్రమంగా పనిచేయడం లేదు. వీటి పరిధిలో మొత్తం 59 మంది గ్రీన్‌అంబాసిడర్లు పనిచేస్తున్నారు. ఈ సిబ్బందికి ప్రతి నెల వేతనాలు ఇవ్వాల్సి ఉండగా ఏ నెలలో కూడా సక్రమంగా జీతాలు ఇచ్చిన దాఖలాలు లేవు. మర్రిపూడి మేజర్ పంచాయతీలో ఆరుగురు గ్రీన్ అంబాసిడర్లు పనిచేయాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం ఒకే ఒక్క గ్రీన్ అంబాసిడర్ మాత్రమే పనిచేస్తున్నారు. జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో ఐదు మంది ఒకేసారి విధుల నుంచి తప్పుకున్నారు. ప్రస్తుతం మండలంలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు అసలు వస్తాయో, రావో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో వారిలో పనితనంలో కూడా మార్పు వచ్చింది. దీంతో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయింది. చెత్త నుండి సంపద కేంద్రాలు కూడా నిరుపయోగంగా మారాయి. చెత్త సేకరణ రిక్షాలు రైతు సేవా కేంద్రం వద్ద ఏ పార్టులకు ఆ పార్టులు ఊడిపోయి నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. మండలంలో గతంలో మూడు టన్నులు చెత్త సేకరించిన సిబ్బంది ప్రస్తుతం ఆ పని చేయడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి ఈ కేంద్రాలను సక్రమంగా నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.



ఉపయోగంలో లేని వ్యర్థ పదార్థాల తొట్లు



డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న పార్టీ శ్రేణులు

పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

- వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: పదవులు పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. స్థానిక పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం నూతనంగా పార్టీ పదవులు పొందిన వారికి దిశానిర్దేశం చేశారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని పటిష్టంగా చేయడానికి కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అధికార పార్టీ నాయకుల అవినీతిని ఎప్పటికప్పుడు ఎండగడుతూ పార్టీ ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సురేష్‌ను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా కిరణ్‌కుమార్, పబ్లిసిటీ వింగ్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, యూత్ వింగ్ అధ్యక్షుడు మారంరెడ్డి గంగాధర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు దాసు శ్రీనివాసులు, బూత్ కమిటీ అధ్యక్షుడు కొమ్మాలపాటి మదన మోహన్‌రావు, రైతు విభాగం అధ్యక్షుడు బొల్లినేని నాగేశ్వరరావు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీరాములు గుప్తా, బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వసంతరావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలీం, క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు మిడసల అశోక్, మహిళా విభాగం అధ్యక్షురాలు యనమల మాధవి, పంచాయతీరాజ్ విభాగం షేక్ వన్నూరు, ఆర్‌టీఐ వింగ్ అధ్యక్షుడు దిండు నరశింహం, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడు ఇనకొల్లు సుబ్బారెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షుడు ధారా మాధవరావు, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసులరెడ్డి, ఐటీ వింగ్ అధ్యక్షుడు యర్రా రామకృష్ణ, డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు దావులూరి అంకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఢాకా పిచ్చిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సభ్యుడు కాటా మాధవరావు, జిల్లా జనరల్ సెక్రటరీ మాచేపల్లి నాగయ్యలు సురేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. బత్తిన మదన మనోహర్ షేక్ కరీం, షేక్ అల్లాఉద్దీన్, సోమిశెట్టి సురేష్, షేక్ కరిముల్లా, ఆరేటి లక్ష్మీనారాయణ, మాదాల శంకర్, పఠాన్ రియాజ్, పివిరెడ్డి, కోటేశ్వరరావు, రాపూరి ప్రభావతి, పాడి బండ్ల కోటేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండపి: వైఎస్సార్ సీపీలో వివిధ హోదాల్లో పదవులు పొందిన కొండపి మండల నాయకులు సింగరాయకొండలో బుధవారం డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదవులు పొందిన వారంతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, కొండపి నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ వై.వసంతరావు, కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడు షేక్ వన్నూరు, ఇంటలెక్చువల్ అధ్యక్షుడు భువనగిరి సత్యనారాయణ, మండవ మాలకొండయ్య, బచ్చలకోటు, రవీంద్రరెడ్డి, షేక్ నజీర్, మధు, మహేష్, వినోద్, రవి పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



విశిష్ట అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథస్వామి విగ్రహమూర్తులు



బాబాగుడిలో సామూహిక వ్రతాలు

కనిగిరిరూరల్: మాఘ పౌర్ణమి పురస్కరించుకుని పట్టణంతో పాటు, మండలంలోని పలు ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక షిర్డీ సాయి బాబా దేవస్థానంలో సామూహిక సత్యన్నారాయణ స్వామి వ్రతాలు చేశారు. వినాయక పూజ, నవగ్రహ మండపారాధన, స్వామి సహస్ర నామార్చన, పంచామృతాభిషేకం, వ్రత కథా పారాయణం, మంత్ర పుష్పం, ఆశీర్వచనం కార్యక్రమాలు ఆలయ పూజారి మణికంఠ స్వామి పర్యవేక్షణలో జరిగాయి. విశిష్ట పూజల్లో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ దంపతులు, గాదంశెట్టి లక్ష్మణ్, రాజేశ్వరి దంపతులు, జొన్నల గడ్డ సురేష్, ఆదిలక్ష్మి, దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వీసీ రామశాస్త్రీ, వాగిచర్ల వెంకటేశ్వర్లు, శ్రీరామ్ మురళీ, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని దొంతులమ్మ గుడిలోని ఉమా మహేశ్వర స్వామి సన్నిధిలో మాఘ పౌర్ణమి పురస్కరించుకుని కళ్యాణోత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో అద్దంకి బాలరంగయ్య, నాగలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. దేవస్థాన కమిటీ నాయకులు ఆర్ రామయ్య నాయుడు, టంగుటూరి గోవిందరావు, కొప్పరపు బాల వెంకట సుబ్బారావు, ముండ్లమూరి మాల కొండయ్య, కిషోర్, ఇన్నమూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మాఘ పౌర్ణమి వేడుకలను మండలంలోని అయ్యలూరివారిపల్లె తిరుమలనాథస్వామి ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు రామ్మూర్తి శ్రీదేవి, భూదేవి, తిరుమలనాథస్వామి మూల విగ్రహమూర్తులకు అభిషేకం, విశిష్ట పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రత్యేక పూజల్లో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి



దొంతులమ్మ గుడిలో ప్రత్యేక పూజలు

ముగిసిన శ్రీలక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్ట



మాజీ ఎమ్మెల్యే కదిరిని సన్మానిస్తున్న నాయకులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని అయ్యలూరివారిపల్లెలో నూతనంగా నిర్మించిన గణపతి ఆలయంలో గత 3 రోజులుగా జరుగుతున్న శ్రీలక్ష్మీ మహాగణపతి విగ్రహప్రతిష్ట బుధవారం ఘనంగా అర్చకుల వేద మంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆలయ అర్చకులు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, ముత్యాల రమణారెడ్డి, జి.రమణారెడ్డి, జి.తిరుమలకొండారెడ్డి, పెద్దిరెడ్డి రామిరెడ్డి, పాలుగుళ్ల మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, యస్.శివారెడ్డి, పట్నం తిరుపతయ్య పలువురు పాల్గొన్నారు.

అన్య పదార్థాలు లేకుండా చూసుకోవాలి

టంగుటూరు: పొగాకు క్యూరింగ్, గ్రేడింగ్‌లో అన్య పదార్థాలు లేకుండా చూసుకోవాలని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు అన్నారు. కె. ఉప్పలపాడులో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. సీటీఆర్ఐ ఆర్ ఎస్ కందుకూరు ప్లాంట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త గంగాధర్ ఎఫ్ సీ ఆర్ 15, సిరి పొగాకు వంగడాల మధ్య దిగుబడి, వ్యత్యాసాలు లక్షణాలు, సాగు వివరాలు నాణ్యత గురించి వివరించారు. కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునే రైతులు బోర్డు క్షేత్ర సహాయాధికారి లేదా బోర్డు క్షేత్రాధికారికి తెలియజేయాలన్నారు. క్యూరింగ్ సమయంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే ఆలస్యంచేయకుండా పొగాకు బోర్డుకు తెలియజేస్తే బీమా వారికి తెలియజేస్తామని పేర్కొన్నారు. క్షేత్ర అధికారి ఉపేంద్ర, సిటీఆర్ఐ సెంటర్ బ్రీడింగ్ సైంటిస్ట్ గంగాధర్, ఐటీసీ ప్రతినిధి వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లింపులో జాప్యం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు హనీఫ్

సీఎస్‌పురం(పామూరు): ప్రాజెక్టుల నిర్మాణం, జాతీయ రహదారుల నిర్మాణంలో భూములు, ఇళ్లు కోల్పోయే కు పరిహారం చెల్లింపులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ మండల కమిటీ సమావేశం పాదిలి నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములు, నివాసగృహాలు కోల్పోయిన రైతులకు ఇంతవరకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదన్నారు. మండలంలోని అంబవరం కొత్తపల్లి, రేగులచెలక, గుంతచెన్నంపల్లి, ఉప్పలపాడు, కె..అగ్రహారం తదితర ప్రాంతాల్లో నిర్మిస్తున్న బెంగుళూరు కడప విజయవాడ (బీకేవి) గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించకుండానే రోడ్డు నిర్మిస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వేమార్గంలో కూడా భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం ఇవ్వాల్సి ఉందని, వారికి తక్షణం పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు.

అర్హులందరికీ నివేశన స్థలాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. సమావేశంలో సీపీయం మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, బి.జేసురత్నం, పి.నరసింహులు, డోలా తిరుపతయ్య, జి.ఏసుదాసు, కే.థామస్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలు బాధ్యతగా పనిచేయాలి

పొన్నలూరు: గ్రామ రెవెన్యూ అధికారులు బాధ్యతగా పనిచేసి సమస్యలపై వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించాలని తహసీల్దార్ పుల్లారావు పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీవెన్స్‌తో పాటు ఇటీవల నిర్వహించి ప్రజా వేదికలో వచ్చిన అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా రైతులు నుంచి భూ సమస్యలపై వచ్చే అర్జీలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో రీ సర్వే డీటీ వెంకటేశ్వరరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దేవదాయ భూముల్లో నిర్మాణాలు చేపడితే చర్యలు

పామూరు: దేవాదాయ భూముల్లో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు చేపడతామని శ్రీమదన వేణుగోపాలస్వామి ఆలయ ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగిరెడ్డి అరవింద బుధవారం దేవాలయ కార్యాలయంలో ఆలయ ఈఓ నరసింహబాబుతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆలయ ఏఓ నరసింహబాబు మదన వేణుగోపాలస్వామి, వల్లీభుజంగేశ్వరస్వామి ఆలయాలకు చెందిన భూముల్లో కొందరు అక్రమంగా నిర్మాణాలకు యత్నిస్తున్నారని ఎవ్వరికి ఆలయ భూముల్లో నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు ఇవ్వవద్దని పంచాయతీ కార్యదర్శి అవరిందను కోరారు. ఆలయానికి చెందిన పలు భూముల వివరాలపై ఆలయ ఈఓ పంచాయతీ కార్యదర్శితో చర్చించారు.

దివ్యాంగులకు అన్నదానం



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరిరూరల్: మదర్ థెరిస్సా సేవా సమితి సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, చెరుకూరి వెంకట నారాయణ ఆర్థిక సహకారంతో బుధవారం సదరం ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు వచ్చిన దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నదాన కార్యక్రమంను ప్రారంభించి మాట్లాడుతూ సమాజ సేవలో థెరిస్సా సేవా సంస్థ సభ్యులు కృషిని కొనియాడారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య, వైద్యులు ఆంజనేయులు, జోషితా రెడ్డి, తిరుపతిరెడ్డి, న్యాయవాదుతు పాశం పిచ్చయ్య, సుమైర్, థెరిస్సా సేవాసమితి గౌరవాధ్యక్షుడు సయ్యద్ యాసీన్, అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎన్ రసూల్, పసుపులేటి అరుణోధర్, టీడీపీ నాయకుడు ఎస్‌కే జంషీర్ అహమ్మద్, మాజీ ఏఎంసీ డైరక్టర్ బొట్టు శ్రీను, పచ్చవ శేఖర్, వాగిచెర్ల వెంకటే శ్వర్లు, ద్రోణాదుల చెంచులు, ఈర్ల విజయ రామరాజు, రవి, నాయబ్, సూరసాని నర్సారెడ్డి, బాజీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సుందరయ్య భవన్‌ను సందర్శించిన చింతలచెరువు



చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డిను సన్మానిస్తున్న సుందరయ్య భవన్‌నిర్మాణ కమిటీ

కనిగిరిరూరల్: స్థానిక సుందరయ్య భవన్‌ను బుధవారం రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతల చెరువు సత్యన్నారాయణ రెడ్డి సందర్శించారు. సత్యన్నారాయణరెడ్డి ఆయన తల్లిదండ్రులు చింతలచెరువు వెంకట నారాయణరెడ్డి, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం సుందరయ్య భవన్‌లోని సమావేశ మందిరం నిర్మాణానికి సహకారం అందించారు. సుందరయ్య భవన్ పునః నిర్మాణంలో భాగస్వామి అయిన చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డిని సీపీఎం, యూటీఎఫ్, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

వివాహ వేడుకలో దద్దాల



వివాహ వేడుకలో పాల్గొన్న దద్దాల నారాయణ, ఇతర నేతలు

కనిగిరిరూరల్: మండలంలోని తుమ్మగుంటలో గుర్రపుశాల బాలరాజు, రాజ్యంల కుమారుడు జి.రమేష్ వివాహ వేడుకల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కౌన్సిలర్ రామన బోయిన ప్రశాంతి శ్రీను, నాయకులు పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి, స్వర్ణ ఏడుకొండలురెడ్డి, ఓబులేసు, తెల్లగడ్డం వెంకట్రావ్, కత్తి కేశవ, లక్ష్మణ్, జయరావు, రోశయ్య, అల్లూరయ్య, కృష్ణయ్య, విజయ్, తిరుపతిరెడ్డి, శ్రీహరిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, డి. వెంకట స్వామిరెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యం చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు

పీసీపల్లి: 30 ఏళ్ల నుంచి నా అనుభవంలో ఉన్న భూమిని దౌర్జన్యంగా లాక్కోవాలని చూస్తున్నారని మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన నరాల రమణమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బద్దల కొండారెడ్డి నా భూమికి అక్రమంగా పట్టా తయారు చేయించి జేసీబీ చదును చేయించాడని వాపోయింది. విచారించి న్యాయం చేయాలని వేడుకుంది.

విలేజ్ పార్కు స్థలం పరిశీలన

కొండపి: పంచాయతీలోని కట్టవారిపాలెం గ్రామ సమీపంలోని ఉన్న ప్రభుత్వ భూమిని విలేజీ పార్కు కోసం డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ బుధవారం పరిశీలించారు. మండల కేంద్రంలో పార్కు నిమిత్తం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధి హామీ నిధుల ద్వారా పార్కును ఏర్పాటు చేయనున్నారు. తొలి విడతగా పార్కులో చెట్లను నాటి, వాకింగ్ ట్రాక్, నీడ చెట్లను ఏర్పాటు చేసి పెంచతామన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ రామాంజనేయులు, ఏపీఓ మహాలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.